# సూర్యోపనిషత్తు

**– డా. రామనాథపరిమి**

**ఉపోద్ఘాతము :**

అధర్వణవేద ప్రవిభక్తమై సూర్యగాయత్రీమంత్ర ప్రతిపాదకమై బ్రహ్మమాత్రంలో పర్యవసిస్తూ సూర్యోపనిషత్తు విజృంభిస్తోంది. ఇది ఆదిత్యవిద్య. నిరంతరమూ తన అనుగ్రహరోచిస్సుల చేత ధరణిపై జీవరసాన్ని ఊరించేటువంటి ప్రత్యక్షదైవం సూర్యభగవానుడి మంత్రాన్నీ ధ్యానాన్నీ మాహాత్మ్యాన్నీ మనముందు ఉంచడానికీ ఆదిత్యునికీ బ్రహ్మతత్త్వానికీ ముడివేయడానికి ఈ ఉపనిషత్తు పూనుకుంటోంది. మానవుల మీద ఎంతో కనికారాన్ని చూపిస్తూ వేదమాత అనుగ్రహించిన విద్య ఇది.

ఈ విద్యకు ద్రష్ట బ్రహ్మదేవుడు. **"హంసః సోఽహం రాం"** అనేది బీజం. **"హంస"** శబ్దము పరమాత్మవాచకం. **"రాం"** అనేది అగ్ని (తేజో) బీజం. **"సోహమనేది"** అపరోక్షానుభూతిపదం. ఇంతటి శక్తిని పుంజీభూతం గావించు కోవడంలోనే ఈ విద్య పరమాత్మవిద్యకు అభిన్నమని తెలుస్తోంది. ఇక హ్రీం అనే హృల్లేఖ ఈ విద్యకు శక్తిగా చెప్పబడింది. వియదాదిసర్గసంయుక్తమైన **"హయవరల"** అని కీలకం. ధర్మార్థకామమోక్షాలనేచతుర్వర్గసాధనకు ఈ విద్య ప్రయోక్తవ్యమై ఉంది. పరమేశ్వరుడూ నారాయణుడూ అయిన సూర్యుడు ఈ మంత్రాధిదేవత. ఆయనే పరమాత్మ. అందుచేత ఈ విద్యోపాసకుడు బ్రహ్మనిష్ఠుడే తప్ప అన్యుడు కాడు.

సూర్యుడికి ప్రత్యగభిన్నబ్రహ్మత్వం ఎలా సంప్రాప్తించింది అనే ప్రశ్నకు సమాధానం చెప్పబడుతోంది. ఓంకారం పరంబ్రహ్మను ఆపాదించే శబ్దం. ఈ శబ్దావయవాలైన అకార–ఉకార–మకారాలు భూః–భువః–సువః అనేటువంటి వ్యాహృతులతో పరిణతమౌతున్నాయి. ఇవి బ్రహ్మపదార్థంలోని విద్యనూ అవిద్యనూ సూచిస్తాయి. ఇక్కడ చెప్పబడిన ఏ సవిత పరమేశ్వరుడైతే మనలోని బ్రహ్మమాత్ర

జనకమైన బుద్ధులను ప్రచోదించవలెనో ఆ వరేణ్యుడైన భర్గుడు — నిష్ప్రతియోగికమైన చిన్మాత్రస్వరూపం — అది స్వమాత్రమేనని మనం ధ్యానిస్తున్నాము అన్న అర్థాన్ని స్థాపించే ఈ విద్యను ఉపాసించే బ్రాహ్మణుడు బ్రహ్మనిష్ఠుడై విదేహముక్తుడవుతున్నాడు.

సూత్రాంతర్యామి ప్రత్యగ్రూపంగా స్థిరచరాచరజగత్తుకు సూర్యుడే ఆత్మ. ఆకాశము మొదలుగా ఉన్న పంచభూతమయమైన కార్యభౌతికాలన్నీ ఆయన నుండే ఉద్భవిస్తున్నాయి. సూర్యుడి నుండి అగ్నిష్టోమాది యజ్ఞాలు పుడుతున్నాయి. ప్రపంచ జీవనహేతువైన మేఘం ఆయన నుండే పుడుతోంది. అన్నం కూడా ఆయన నుండే ఉప్పతిల్లుతోంది. అన్నాదుడైన జీవుడు కూడా తదనుసారేణ ఆయన నుండే పుడుతున్నాడు.

అటువంటి ఆదిత్యుడిని మించిన మహద్వస్తువు మరొకటి ఏముంది గనుక! కనుకనే వేద మాత ఆయన్ను స్తుతిస్తున్నది. స్తుతి అనే ప్రక్రియ వేదమాత మనకు అనుగ్రహించిన గొప్ప ఉపకరణం. స్తుతి కేవలం భగవద్వస్తువుకు, భగవద్గుణాలకు మాత్రమే తగినది. ఇది వేదమాత మనకు చూపుతున్న ఆదర్శం. స్తుతి అంటే "నీవింతవాడవు అంతవాడవు" అనే పొగడ్తే కదా. కారణాంతరాల చేత ఒక మానవుడు వేరేమానవుడిని స్తుతిస్తూ అన్నపుడు అసత్యం కావచ్చు కానీ, భగవంతుడి విషయంలో ఆయన నిజంగా మనం అన్నట్టుగానే "అంతవాడు ఇంతవాడే" కనుక స్తుతివలన భగవంతుడికి ప్రత్యేకంగా కట్టబెట్టబడే మకుటాలు ఏమీ లేవు. "ఆదిత్యుడా! నీవు త్రిమూర్త్యాత్మకుడవు! వేదాత్మవు నీవే!" వంటి మాటలతో వేదమాత చేసిన సూర్యదైవస్తుతి భగవద్ జ్ఞానాన్ని మనకు కలిగించడం కోసం ఉన్నది. తత్త్వాన్ని తెలియజేయడం ద్వారా మన దృష్టిని విస్తృతి పరచడం కోసం ఉన్నది.

ఆదిత్యుడా! నీవే ప్రత్యక్షమైన కర్మకర్తవు! నీవే ప్రత్యక్షంగా ఉన్న బ్రహ్మవు! ప్రత్యక్ష విష్ణుడవు! ప్రత్యక్షరుద్రుడవు! ప్రత్యక్షఋక్కువు, యజస్సువు, సామమవూ నీవే! నీవే సర్వచ్ఛందోమయస్వరూపుడవు! అంటూ ఉపనిషత్తు స్తుతిస్తున్నది.

ఆదిత్యుని నుండే వాయువు పుడుతోంది. ఆయన నుండే భూమి పుట్టింది. అగ్ని పుడుతున్నది. ఆకాశమూ దిక్కులూ పుడుతున్నవి. దేవతలు పుడుతున్నారు. వేదాలు పుడుతున్నవి. ఈ ఆదిత్యుడే బ్రహ్మ. ఈ ఆదిత్యుడే అంతఃకరణ–మనో–బుద్ధి–చిత్త–అహంకారాలు. ఆదిత్యుడే ప్రాణ–అపాన–వ్యాన–ఉదాన–సమానాలనే పంచప్రాణాలు. ఆదిత్యుడే త్వక్–చక్షు–శ్రోత్ర–జిహ్వా–ఘ్రాణాలనే పంచజ్ఞానేంద్రియాలు. ఆయనే వాక్–పాణి–పాద–పాయు–ఉపస్థలనే పంచ కర్మేంద్రియాలు. ఆదిత్యుడే శబ్ద–స్పర్శ–రూప–రస–గంధాలనే పంచవిషయాలు. ఆదిత్యుడే ఆనందమయుడు, విజ్ఞానమయుడు. జీవంలోని ప్రతీకదలికా ఆయన వలననే కనుక, ప్రాణమూ, జ్ఞానమూ, కర్మవిషయమూ, కోశమూ కదలికలే కనుక ఇవన్నీ ఆయన స్వరూపాలే.

అటువంటి మిత్రుడికి నమస్సులర్పించి, మృత్యువునుండి కాపాడమని వేడుకుంటోందీ ఉపనిషత్తు. ఏ సూర్యుడి నుండైతే భూతాలు ఉద్భవిస్తున్నవో ఏ సూర్యుడి వలన పరిపాలింపబడుతున్నవో ఏ సూర్యుడిలోకి అయితే లయం చెందుతున్నవో ఆ సూర్యుడు అహం పదార్థం కాక మరొకటి ఎలా కాగలదు ఇదే సూర్యతత్త్వంలోని వైలక్షణ్యం. ఆయన ఎంత ప్రత్యక్షమో ఆయన మహిమ అంత ప్రత్యక్షం. ఆయన దయ కూడా అంతే ప్రత్యక్షం. అటువంటి సవిత మనకు జ్ఞానచక్షువునను గ్రహించాలి గాక! ఇక్కడ ఉపయోగింపబడిన పర్వశబ్దం కాలాన్ని సూచిస్తుంది. అటువంటి సహస్రకిరణుడైన ఆదిత్యుడు మనలను రక్షించుగాక అనే అర్థంతో దివ్యమంత్రాన్ని వేదమాత ఈ ఉపనిషత్తు ద్వారా మనకు అనుగ్రహిస్తోంది.

ముందునుండీ, వెనుకనుండీ, పైనుండీ, కిందనుండీ అన్నివైపుల నుండీ మనలను ఈ అనుత్తమదైవం రక్షించాలనీ దీర్ఘాయువునివ్వాలనే మంత్రవాణి ఇది. సూర్యుడికి ఉన్న పేర్లలో ఒకటి ఘృణి. అంటే దయాపూరుడు అని. ఇంతటి ఆర్ద్రచిత్తం మరే దేవతకు ఉన్నది కనుక! అటువంటి సౌరసంబంధమైన అష్టాక్షరీమంత్రం ఇక్కడ

ప్రతిపాదింపబడింది.ఓంకారం ఏకాక్షరబ్రహ్మము. "ఘృణి" రెండక్షరాలు. "ఆదిత్య" అనేది మూడక్షరాలు. వెరసి ఇది అష్టాక్షరి. అనర్హుడివద్ద ఈ విద్య పేరైనా ఎత్తవద్దని ఈ ఉపనిషత్తు చేసిన హెచ్చరిక.

ఈ మంత్రాన్ని జపించేవాడికి బ్రాహ్మణ్యం సిద్ధిస్తుంది, సర్వరోగభయం నుండి విముక్తి లభిస్తుంది, లేమి నశిస్తుంది, పవిత్రత చేకూరుతుంది, భాగ్యం దొరుకుతుంది ఇత్యాది ఫలితాలను ఈ ఉపనిషత్తు చెప్పింది. క్రమంతప్పక ఈ మంత్రాన్ని జపించేవాడు ఉన్నతిని పొందుతాడట. వేదవిజ్ఞానం అతన్ని వరిస్తుంది. త్రిసంధ్యలలో ఈ మంత్రాన్ని జపించినవాడికి వందయజ్ఞాలు చేసిన ఫలితం లభిస్తుంది. సూర్యాభిముఖంగా ఈ మంత్రాన్ని జపించినవాడు మృత్యువునుండి రక్షింపబడతాడు.

స్వస్తి

# సూర్యోపనిషత్ సూర్యాథర్వశీర్షం చ అథర్వవేదీయ సామాన్యోపనిషత్

శ్లో. సూదితస్వాతిరిక్తారిసూరినందాత్మభావితమ్ ।
సూర్యనారాయణాకారం నౌమి చిత్సూర్యవైభవమ్

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ సూర్యోపనిషత్ ప్రారంభః**

హరిః ఓం అథ సూర్యాథర్వాంగిరసం వ్యాఖ్యాస్యామః ।
బ్రహ్మా ఋషిః । గాయత్రీ ఛందః । ఆదిత్యో దేవతా ।
హంసః సోఽహమగ్నినారాయణయుక్తం బీజం । హృల్లేఖా శక్తిః ।
వియదాదిసర్గసంయుక్తం కీలకం ।
చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థే వినియోగః ।
షట్స్వరారూఢేన బీజేన షడంగం రక్తాంబుజసంస్థితం ।
సప్తాశ్వరథినం హిరణ్యవర్ణం చతుర్భుజం
పద్మద్వయాభయవరదహస్తం కాలచక్రప్రణేతారం
శ్రీసూర్యనారాయణం య ఏవం వేద స వై బ్రాహ్మణః ।
ఓం భూర్భువఃసువః । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య
ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ।

సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ । సూర్యాద్వై ఖల్విమాని
భూతాని జాయంతే ।
సూర్యాద్యజ్ఞః పర్జన్యోఽన్నమాత్మా నమస్త ఆదిత్య ।
త్వమేవ ప్రత్యక్షం కర్మకర్తాసి । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి ।
త్వమేవ ప్రత్యక్షం విష్ణురసి ।
త్వమేవ ప్రత్యక్షం రుద్రోఽసి । త్వమేవ ప్రత్యక్షమృగసి ।
త్వమేవ ప్రత్యక్షం యజురసి ।
త్వమేవ ప్రత్యక్షం సామాసి । త్వమేవ ప్రత్యక్షమథర్వాసి ।
త్వమేవ సర్వం ఛందోఽసి ।
ఆదిత్యాద్వాయుర్జాయతే । ఆదిత్యాద్భూమిర్జాయతే । ఆదిత్యాదాపో
జాయంతే । ఆదిత్యాజ్జ్యోతిర్జాయతే ।
ఆదిత్యాద్వ్యోమ దిశో జాయంతే । ఆదిత్యాద్దేవా జాయంతే ।
ఆదిత్యాద్వేదా జాయంతే ।
ఆదిత్యో వా ఏష ఏతన్మండలం తపతి । అసావాదిత్యో బ్రహ్మ ।
ఆదిత్యోఽన్తఃకరణమనోబుద్ధిచిత్తాహంకారాః । ఆదిత్యో వై
వ్యానః సమానోదానోఽపానః ప్రాణః ।
ఆదిత్యో వై శ్రోత్రత్వక్చక్షూరసనఘ్రాణాః । ఆదిత్యో వై
వాక్పాణిపాదపాయూపస్థాః ।
ఆదిత్యో వై శబ్దస్పర్శరూపరసగంధాః । ఆదిత్యో వై
వచనాదానాగమనవిసర్గానందాః ।
ఆనందమయో జ్ఞానమయో విజ్ఞానానమయ ఆదిత్యః । నమో మిత్రాయ
భానవే మృత్యోర్మా పాహి ।

భ్రాజిష్ణవే విశ్వహేతవే నమః । సూర్యాద్భవంతి భూతాని సూర్యేణ పాలితాని తు ।
సూర్యే లయం ప్రాప్నువంతి యః సూర్యః సోఽహమేవ చ । చక్షుర్నో
దేవః సవితా చక్షుర్న ఉత పర్వతః ।
చక్షుర్ధాతా దధాతు నః । ఆదిత్యాయ విద్మహే సహస్రకిరణాయ
ధీమహి । తన్నః సూర్యః ప్రచోదయాత్ ।
సవితా పశ్చాత్తాత్సవితా
పురస్తాత్సవితోత్తరాత్తాత్సవితాధరాత్తాత్ ।
సవితా నః సువతు సర్వతాతిం సవితా నో రాసతాం దీర్ఘమాయుః ।
ఓంఇత్యేకాక్షరం బ్రహ్మ । ఘృణిరితి ద్వే అక్షరే । సూర్య
ఇత్యక్షరద్వయమ్ । ఆదిత్య ఇతి త్రీణ్యక్షరాణి ।
ఏతస్యైవ సూర్యస్యాష్టాక్షరో మనుః । యః సదాఽహరహర్జపతి స
వై బ్రాహ్మణో భవతి స వై బ్రాహ్మణో భవతి ।
సూర్యాభిముఖో జప్త్వా మహావ్యాధిభయాత్ప్రముచ్యతే ।
అలక్ష్మీర్నశ్యతి । అభక్ష్యభక్షణాత్పూతో భవతి ।
అగమ్యాగమనాత్పూతో భవతి । పతితసంభాషణాత్పూతో భవతి ।
అసత్సంభాషణాత్పూతో భవతి ।
మధ్యాహ్నే సూరాభిముఖః పఠేత్ ।
సద్యోత్పన్నపంచమహాపాతకాత్ప్రముచ్యతే ।
సైషాం సావిత్రీం విద్యాం న కించిదపి న కస్మైచిత్ప్రశంసయేత్ ।
య ఏతాం మహాభాగః ప్రాతః పఠతి స భాగ్యవాఞ్జాయతే ।
పశూన్విన్దతి । వేదార్థం లభతే ।
త్రికాలమేతజ్జప్త్వా క్రతుశతఫలమవాప్నోతి । యో హస్తాదిత్యే
జపతి స మహామృత్యుం తరతి య ఏవం వేద ॥

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి సూర్యోపనిషత్సమాప్తః**